Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 09 జూన్ 2024 , పేజీలు : 03.

## రామోజీరావు కి నివాళులు అర్పించిన ఎల్లారెడ్డి పాత్రికేయులు.

**ఎల్లారెడ్డి, 08 జూన్, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శనివారం ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు(88) మృతి పట్ల పాత్రికేయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాజీ సీనియర్ పాత్రికేయులు, ప్రస్తుత లాయర్ పండరీ మాట్లాడుతూ రామోజీరావు మృతి పాత్రికేయులకు తీరని లోటని 1974 లో విశాఖ లో మొట్టమొదట ఆన్న దాత సంస్థను స్థాపించి అంచెలంచెలుగా ఈనాడు గ్రూప్స్ స్థాపించారు అని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర అవార్డులు అందుకున్నారు. తెలుగు జాతి కీర్తిని జాతీయ స్థాయిలో ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చారు అని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు



## గ్రామదేవతలకు ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన

**లింగంపేట్, జూన్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

లింగంపేట్ మండలంలోని పరుమల్ల గ్రామంలో శనివారం గ్రామస్తులు గ్రామ దేవతలకు ఎడ్లబండ్ల ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాల వారు ఎడ్ల బండ్లను ప్రధాన వీధుల గుండ ఊరేగింపు తీస్తూ దుర్గమ్మ,నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ, కట్ట మైసమ్మ, ఎల్లమ్మ ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్లను తిప్పారు. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమను తమ పిల్లలను సుఖ సంతోషాలతో ఉండే విధంగా ఆశీర్వదించాలని వర్షాలు సమృద్ధిగా పడాలని వేడుకున్నారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మంజీరాలో ఇసుక తోడేళ్లు.... కన్నెత్తి చూడని అధికారులు..

**రుద్రూర్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 8 :**

మంజీర పరివాహ ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నది. కానీ అటు వైపుగా అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమదారులు తమదైన శైలిలో అక్రమ ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. పోతగల్,కోటగిరి, రుద్రూర్, మండలాల నుండి అంబం, రాంపూర్, వర్ని, మీదుగా ప్రతి రోజు పదుల సంఖ్యలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు వెళ్తున్నాయి. కానీ అధికారులు మాత్రం కన్నెత్తి సైతం చూడడం లేదని అక్రమ ఇసుక దందాను అధికారులే పెంచి పోషిస్తున్నారనేది ప్రధాన ఆరోపణ. పోతంగల్,కోటగిరి, రుద్రూర్ వర్ని మండలాల మీదుగా అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు వెళుతున్నా సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ముడుపులు అందడంతో ఈ తంతు మధ్యాహ్నం



సమయంలో కూడా యదేచ్చగా నడుస్తుందని పలువురు గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. కానీ ఇసుక దళారులు మాత్రం రాత్రి పగలు అని తేడా లేకుండా ఇష్ట రాజ్యాంగ ఇసుక రవాణా చేపట్టడం అధిక రేటుకు అమ్మడం శోచనీయమని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు అక్రమ ఇసుక రవాణాని అరికట్టాల స్థానిక మండలాల ప్రజలు కోరుతున్నారు.

## ఎట్టకేలకు మోక్షం బదిలీలు పదోన్నతులకు ప్రకటన

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 8 :**

మించిపోయిన ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల ప్రక్రియకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఇదివరకు బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లు ప్రధాన ఉపాధ్యాయులుగా కొత్తబడులలో అడుగుపెడతారు. మిగతా స్థానాలకు తాజా బదిలీలో అవకాశం దక్కనుంది. కొంతకాలంగా నిరీక్షిస్తున్న ఉపాధ్యాయులు ఆశలు రేకెత్తిస్తున్నాయి శనివారం నుంచి ప్రత్యేక ప్రక్రియ చేపట్టనున్నారు. జిల్లాల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ కోసం విద్యాశాఖగా గ తేదాది సెప్టెంబర్ 3 నుంచి అక్టోబర్ మూడో గతంలో ప్రకటన విడుదల చేసింది. బదిలీలకు వేలాదిమంది ఉపాధ్యాయులు ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నారు. మొదట 42 మంది గెజిట్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతి లభించింది. మరో 38 మంది స్కూల్ అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి వస్తుంది. పండితులు పీటీలో పోస్టులను క్రమబద్ధీకరించాలని హైకోర్టు తీర్పు నేపథ్యంలో సంబంధిత విభాగాల్లో బదిలీలపై సందిగ్ధం నెలకొంది జిల్లావ్యాప్తంగా 220 మంది పండితులు 23 మంది పిటిలు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న వారు బదిలీలు కాలేకపోయారు.బదిలీ కోసం 1500 పైగా ఎస్జీటీలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఇటీవల కోర్టు టెట్ అర్హత విషయంలో సలింపు ఇవ్వగా డీఎస్సీ 2010 కి ముందు నియమితులైన వారికి టెట్ తప్పనిసరి కాదని తీర్పు వచ్చినట్టు ఉపాధ్యాయురాలు పేర్కొన్నాయి.

### వీరికి మినహాయింపు

జిల్లాలో మూడేళ్లలో పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు బదిలీ ప్రక్రియ నుంచి మినహాయింపు ఇచ్చారు. జిల్లాలో 200 మంది పైగా ఉపాధ్యాయులకు సర్కారు తీసుకున్న నిర్ణయం కాస్త ఊరట ఇచ్చింది..

### యంత్రాంగం సిద్ధం

ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులకు యంత్రాంగం సిద్ధమైంది మొత్తం 40 అంశాలతో కూడిన ఉపాధ్యాయులకు సమగ్ర సమాచారాన్ని సరిచూసే పనిలో అధికారులు నిమగ్న మయ్యారు.ప్రకటన విడుదల కావడంతో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకునేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు.ఎంత శాతం మీద ఉప్పల్ పదోన్నతులు కల్పించాలి. ఎంత మంది విడుద విధులు నిర్వహిస్తున్నారు. మరింత మందికి అవకాశం రావచ్చు ఎన్ని ఖాళీలు ఏర్పడనున్నాయో లెక్క తీయనున్నారు. బదిలీలు పదోన్నతులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని డిఇఓ రాజు వెల్లడించారు. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం దరఖాస్తులు సమర్పించాలన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**బిక్కనూర్, జూన్ 08, సూర్య మేజర్ న్యూస్:**

చేపలు పట్టడానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు చేపల కోసం వేసిన వల కాలుకు చుట్టుకోవడంతో నీట మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గంగాదారి స్వామి (46) చేపలు పట్టడానికి గ్రామ శివారులో ఉన్న పటేల్ చెరువులో వెళ్లి ప్రమాదవశాత్తు కాలుకు వల చుట్టుకొని చెరువులో నీట మునిగి మృతి చెందాడు. మృతుని భార్య సుధారాణి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన స్థలానికి పోలీసులు వచ్చి శవాన్ని చెరువులో నుండి బయటకు తీసి పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ చెప్పారు.



# చేపల వ్యాపారులకు నిరాశ !!

■ **చేపల సీడ్ సరిగలేక వేసవి తాపంతోనే చనిపోవడంతో విలవిల బోతున్న చేపల పెంపకం రైతులు**

**రామారెడ్డి , జూన్ 8 , సూర్య మేజర్ న్యూస్ :**

చేపల వ్యాపారులకు ఈ ఏట నిరాశ కలిగించిందని చేపల పెంపకం రైతులు అంటున్నారు. చేపల సీడ్ సరిగలేక వేసవి తాపంతో చేపలు చనిపోవడంతో విలవిల బోతున్న చేపల వ్యాపారాలు పట్టణాలు కాంక్రీట్? జనారణ్యాలుగా మారిపోతున్న ప్రస్తుత కాలంలో మిద్దె తోటల వైపు గ్రామీణ ప్రజలు సైతం ఆకర్షితులవడం మనం చూస్తునె ఉన్నాం అదే తరహాలో ఈ కామారెడ్డి జిల్లా డ్వాక్రా మహిళామ ణులు నూతన సంప్రదాయానికి నాంది పలికారు. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండాలనీ, తమ పిల్లలకు మంచి భవిష్యత్తునివ్వాలన్న తపనతో 'మిద్దె చేపల పెంపకం' అనే నయా సాగుకు ఆ మహిళలు తెర లేపారు. ఇంతకీ ఈ 'మిద్దె చేపల పెంపకం' ఎలా ఉంటుంది.. ఎంత మొత్తంలో ఖర్చువుతుందనేది తెలుసుకుందాం. రోజురోజుకు పెరుగుతున్న జనాభాతో ఎక్కడ చూసినా పంటలు పండించే పొలాలు తగ్గిపోతున్నాయి. పండించిన పంటలు రసాయనాలతో సాగు చేస్తుండడంతో ప్రజలు ఇటీవల కాలంలోమిద్దె తోటల వైపు( టెర్రక్ ఫార్మింగ్ ) మొగ్గుచూపుతున్నారు. కాబట్టి ఈ మిద్దె తోటల పెంపకం గురించి మీరు వినే ఉంటారు . తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలోని గ్రామాల్లో ఉంటున్న కొందరు సాధారణంగా మనందరికీ చేపల పెంపకం అంటే గుర్తొచ్చేవి చెరువులే. కానీ కామారెడ్డిజిల్లా స్వశక్తి సంఘాల మహిళలు 'ముత్యాలనే పెరట్లో పెంచుతున్నప్పుడు (పేర్ల్ ఫ్రేమింగ్ తెలంగాణ ) చేపల్ని ఎందుకు పెంచలేం?' అనే ఆలోచన చేశారు. మిద్దెలు, పెరళ్లలో చేపలు పెంచుతూ తోటి మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు ఈ మహిళామణులు. స్త్రీనిధి రుణాలతో చేపల పెంపకం చేపడుతూ, తమ ఇంట మత్స్యసిరులను సృష్టిస్తామని అనుకున్నారు. చేపల పెంపకం గురించి మొదట్లో అధికారులకు చెప్పినప్పుడు అయ్యేపని కాదనుకున్నారు. సాధ్యాసాధ్యాలు వివరించి, రుణం ఇస్తామన్నా.. బెడిసి కొడితే పరిస్థితి ఏంటి? అనేదీ ఆలోచించారు. ఇలా అనేక అనుమానాల మధ్య మొదలైన వీరి 'మిద్దె చేపల సాగు' ప్రయాణం ఇప్పుడు అరకొర వసతులతో నడుస్తోంది.రూఫ్ గార్డెన్ మిద్దెతోట సాగుపై పెరుగుతున్న ఆసక్తి శిక్షణ ఇస్తున్నారు . ఉద్యానశాఖ గ్రూప్ సమావే శంలో చేలల్లో చేపల సాగు గురించి చెప్పినప్పుడు ఆసక్తిగా అనిపించింది. కొందరు ప్రయత్నించాలనుకున్నా. అందరూ చేలల్లో షెడ్లు వేసుకున్నారు. మాకేమో పొలం లేదు. వేరే దారుల గురించి వెతికితే.. చిన్న చిన్న ట్యాంకుల్లో చేపల్ని పెంచే బయోఫ్లాక్ విధానం గురించి తెలిసింది. అధికారులకు చెబితే ఆలోచన బాగుందన్నారు. కానీ సంరక్షణ సవాల్‌తో కూడుకున్న విషయం అన్నారు. నీటి వినియోగం, మార్పిడి అంశాలపై ప్రత్యేక తరగతులు చెప్పారు. పర్యవేక్షణ కాస్త కష్టంగానే ఉన్నా పట్టుదలగా ముందుకు వెళ్తున్నా.' – చేపల పెంపకం దారులు మిద్దె చేపల 'ఆసక్తి ఉన్నా అనువైన స్థలం లేదు. ఎదో పద్ధతిలో చేపలు పెంచితే? అన్న ఆలోచన వచ్చింది. మిద్దెపై ట్యాంకుల నిర్మాణం చేయించారు.. ఇదేం కొత్త పద్ధతి కాదు. విదేశాల్లో అమలులో ఉన్నదే కాని అధికారులు ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తూనే ఉన్నారు. మిద్దె చేపల పెంపకందారులు అనుకున్నంతగా సులువు కాదంటున్నారు. మొదట్లో తెచ్చిన చేపలన్నీ చనిపోయాయి. ఎందుకు మీనాలు మరణిస్తున్నాయని ఆరా తీస్తే వాతావరణానికి సర్దుబాటు కావడానికి సమయం పడుతుందన్నారు. భయంతోనే చేపలు ట్యాంకుల్లో కి వదిలాం. ఈసారి బాగా పెరిగాయి. మూడు గంటలకోసారి దానా వేస్తుంటా. రోజులో 5 సార్లు తప్పనిసరిగా వెళ్లిచూస్తుంటామని చెపుతున్నారు. పంటని, చిన్నపిల్లల్ని పెంచినట్టే అపురూపంగా వీటిని కూడా చూసుకుంటున్నాం. ఈ పని తేలికైన పని కాదని అంటున్నారు చేపల పెంపకం దారులు.





## నూతన విద్యా సంవత్సరానికి సర్వం సిద్ధం:

### ఎం ఈ ఓ

**బిక్కనూర్, జూన్ 08, సూర్య మేజర్ న్యూస్:**

నూతన విద్యా సంవత్సర ప్రారంభానికి సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యా వనరుల అధికారి ఎల్లయ్య చెప్పారు. శనివారం **సూర్య దినపత్రిక** తో మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల పాఠ్య పుస్తకాలు కార్యాలయా నికి చేరుకున్నట్లు వివరిం చారు. ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలలో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించేందుకు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆయన చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే ఏకరూప దుస్తులు అందుబాటులోకి వచ్చాయని, మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మౌలిక వసతులు అయిన త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం కల్పించడం జరిగిందని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని ఆయన సూచించారు.



## కేసుల సత్వర పరిష్కారం లోక్ అదాలత్ దేయం..!

♦ **మహిళా న్యాయ మూర్తి హారిక.**

**ఎల్లారెడ్డి, 08 జూన్, సూర్య మెజర్ న్యూస్ :**

కేసుల సత్వర పరిష్కారం, లోక్ అదాలత్ ద్వారా లభిస్తుందని మున్సిప్ కోర్ట్ మహిళా న్యాయమూర్తి హారిక అన్నారు. శనివారం ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ ద్వారా మొత్తం 511 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు, మహిళా న్యాయ మూర్తి హారిక మాట్లాడుతూ క్రిమినల్ కేసులు 47,అస్తి తగాదాలు1, అబ్కారీ కేసులు 28, పిటి కేసులు 407, సైబర్ నేరాలు 29, లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు, కేసులలో కొన్ని మీనాహాయింపులు ఇచ్చి రాజీ పడదగిన క్రిమినల్ నేరాలలో ఇరుపక్షాల ఆమోదం మేరకు రాజీ పద్ధతిన కేసుల పరిష్కారానికి చట్టం అనుమతులు ఉన్నట్లు తెలిపారు. ప్రజలందరికీ తెలిసేందుకే లోక్ అదాలత్ కార్యక్రమాలను జాతీయస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంలో , ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్లు బొజ్జ మహేష్, రాజు, ఆబ్కారి శాఖ అధికారులు, బారాసోసియేషన్ అధ్యక్షుడు నవీద్, సభ్యులు ,వీరయ్య,గోపాల్ రావు, నామ శ్రీని వాస్, సాయి ప్రకాష్ దేష్ పాండే,సతీష్ కుమార్, పండరి, నామ శ్రీకాంత్,సాయి బాబా, కోర్ట్ సిబ్బంధ్ధి తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం

**కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, జూన్ 8 :**

లోక్ అదాలత్ లో కేసుల సత్వర పరిష్కారం లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి హెచ్ పి ఆర్ ఆర్ వరప్రసాద్ అన్నారు. శనివారం కామారెడ్డి లో జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా పలు కేసులను పరిష్కరించాలని సివిల్ కేసులో క్రిమినల్ కేసులు కొన్ని విషయాలలో మినహాయింపులు ఇచ్చి రాజీ పడదగిన క్రిమినల్ నేరాలలో ఇరురుపక్షాల ఆమోదం మేరకు రాజీ పద్ధతిన కేసుల పరిష్కారానికి చట్ట అనుమతులు ఉన్నట్లు తెలిపారు. ఫ్రీ లిటిగేషన్ కేసులు పి ఎల్ సి అనగా రెగ్యులర్ కోర్టుకు రాణి కేసులు కేసుల పరిష్కరించబడినట్లు తెలిపారు. చట్టపరిజ్ఞాన ప్రజలందరికీ తెలిసేందుకే లోకాదళత్ కార్యక్రమాలను జాతీయస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్వ ఫ్యామిలీ కోర్టు హైదరాబాదులో భార్యాభర్తల కేసును పరిష్కరించినందుకు సుప్రీంకోర్టు సైతం అభినందించిందని ఆయన గుర్తు చేశారు. పరిష్కరించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ లోకదాలత్ కు హాజరైన వారికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్, శ్రీనివాస్ నాయక్, జూనియర్ సివిల్ జడ్జ్, సుధాకర్ ,హర్షిని, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ దీక్ష ,పోలీస్ అధికారులు పర్సనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, డిఎస్పి నాగేశ్వరరావు,, సిఐ చంద్రశేఖర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజగోపాల్ గౌడ్, అశోక్ శివరాం, నిమ్మ దామోదర్ రెడ్డి ,బిజెపి డిఫెన్స్ కౌన్సిలింగ్ న్యాయవాదులు రమేష్, మోహన్ రావు ,చిరంజీవి, బారాసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, జిల్లా కోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి, జిల్లా కోర్ట్ సూపర్ డెంట్ చంద్రసేన్ రెడ్డి, భుజంగరావు, వెంకట్రెడ్డి, శ్రీధర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేపల కోసం పోటెత్తిన జనం

**లింగంపేట్, జూన్ 08, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో చేపలకు డిమాండ్ పలికింది. శనివారం మృగశిర కార్తీ పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చేపలు తినాలని ఆనవాయితీగా వస్తుంది. మండలంలోని వివిధ గ్రామాల్లోని చెరువుల వద్ద చేపల కోసం జనం పోటెత్తారు. మృగ శిర కార్తీరోజు చేపలు తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని ఎలాంటి రోగాల బారిన పడరని ప్రజలు నమ్ముతారు. గ్రామాల్లో బొచ్చ చేపలు 150, కొర్రమేను



చేపలు 400 కిలో పలికింది. మృగశిర కార్తీని మండలం లోని ప్రజలు, రైతులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సంమృద్ధిగా పడి పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని దేవుడికి మొక్కుకున్నారు.



# పిస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసిన పోలీసులు...!

**ఎల్లారెడ్డి, 08 జూన్, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో సిఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో శని వారం పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ మీటింగ్ లో సిఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, రాబోయే బక్రీద్ పండుగకు అందరు సహకరించాలని కోరారు . ఈ మీటింగ్ లో బజరంగ్దళ్ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు మరియు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ , నాగిరెడ్డిపేట్ ఎస్సై రాజు పాల్గొన్నారు.





# గోవధ చట్టాన్ని అమలు చెయ్యాలని పోలీసులకు వినతి పత్రం ఇచ్చిన విశ్వ హిందు పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు

**ఎల్లారెడ్డి, 08 జూన్, సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షించి గోవద జరగకుండా చూడాలని గోవద చట్టన్నీ కఠినంగా అమలు చేయాలని శనివారం ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ , ఎస్ ఐ మహేష్, నాగిరెడ్డి పేట్ యస్ ఐ రాజు కి విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఎల్లారెడ్డి శాఖ తరుపున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ వినోద్, ఎల్లారెడ్డి సంయోజక్ భారత్, తులసి దాస్, గోరక్ష రాహుల్ నాగసాయి, చరణ్, బన్నీ పాల్గొన్నారు..



# ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించాలి: స.హ చట్ట ప్రతినిధి

**భిక్కనూరు, జూన్ 08, సూర్య మేజర్ న్యూస్:**

ఉపాధి హామీ కూలీలకు రోజువారి కూలీ 300 రూపాయలు చొప్పున చెల్లించాలని సమాచార హక్కు చట్ట జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రం శివారులో ఉపాధి హామీ పనుల వద్ద ఉపాధి హామీ కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలను ఉపాధి హామీ కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనులు ముగిసేంతవరకు టెంటు సౌకర్యం, పనిముట్లు ప్రభుత్వమే అందించాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# 10న యథావిధిగా ప్రజావాణి: కలెక్టర్

**కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, జూన్ 8:**

కామారెడ్డి జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 10నుంచి యథావిధిగా కొనసాగుతుందని కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియడంతో ప్రజావాణి తిరిగి కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారులకు తెలియజేయాలని సూచించారు.



# తపస్ ఆధ్వర్యంలో బడిబాట పోస్టర్ ను ఆవిష్కరించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 8 :**

తపస్ ఆధ్వర్యంలో జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వ బడులు అవి కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో అనుభవమైన ఉపాధ్యాయుల ద్వారా సంస్కారవంతమైన విద్యను పొందుతూ ప్రభుత్వ వ్యవస్థను బలోపేతం చేయడానికి అవసరమైన ఏర్పాట్లు కూడా చేస్తున్నామని, కావున విద్యార్థుల తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరుతూ, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కామారెడ్డి జిల్లా పక్షాన బడిబాట పోస్టర్ను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందిస్తూ జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ విద్యా వ్యవస్థ లో జిల్లాను అగ్రగామిగా నిలపాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియ మరింత పారదర్శకంగా జరుపుటకు జిల్లా యంత్రంగానికి ఆదేశాలు ఇస్తామని కామారెడ్డి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి రాష్ట్ర బాధ్యులు మేక రామచంద్రం, జిల్లా బాధ్యులు ఆంజనేయులు, రాజశేఖర్, సంతోష్, బాల్ కిషన్ ,దత్త చారి, నర్సింలు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# గ్రామాలలో పారిశుద్ధ సమస్య తలెత్తకుండా చూడాలి: ఎంపీడీవో

**బిక్కనూర్, జూన్ 08, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సూచించారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, మురికి కాలువల పక్కన ఉన్న ముళ్ళ పొదలను, చెత్తాచెదారాన్ని తొలగించాలని, మంచినీటి కుళాయిలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నీరు నిలువ లేకుండా చూసే విధంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయని, నీరు నిల్వ లేకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిక్కనూర్ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

